## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 73 బుధవారం, అక్టోబరు 9, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## హరియాణా, జమ్మూ-కశ్మీర్‌లో

# కమలం హవా

హరియాణాలో హ్యాట్రిక్ విజయం.. జమ్మూకశ్మీర్‌లో గణనీయంగా సీట్లు

ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి మూడోసారి విజయం

హరియాణాలో 90 సీట్లకుగాను 48 స్థానాల్లో బీజేపీ గెలుపు

37 స్థానాలతో సరిపెట్టుకున్న కాంగ్రెస్.. ఖాతా తెరవని ఆప్

లెక్కింపులో తొలుత కాంగ్రెస్ జోరు.. తర్వాత పుంజుకున్న బీజేపీ

కాంగ్రెస్ భస్మాసుర హస్తం.. కుమ్ములాటలతో గెలుపు దూరం

హస్తంవైపు జాట్లు.. దాంతో బీజేపీవైపునకు జాటేతర వర్గాలు!

**సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో ఒకింత నిరాశ చెందిన కమలనాథులకు.. హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు కొత్త ఉత్సాహాన్నిచ్చాయి! ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి మరీ హరియాణాలో హ్యాట్రిక్ విజయం సాధించిన బీజేపీ.. జమ్మూకశ్మీర్‌లో గతంలో కన్నా ఎక్కువ సీట్లు సాధించి సత్తా చాటింది! రెండు చోట్లా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పాయి! హరియాణాలో కాంగ్రెసదే విజయమని.. బీజేపీకి మళ్లీ అధికారం సుదూర స్వప్నమేనని.. జమ్మూకశ్మీర్‌లో హంగ్ తప్పదని అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కానీ.. హరియాణాలో బీజేపీ గెలుపు ఢంకా మోగిస్తే.. జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయనాదం చేసింది!!**

న్యూఢిల్లీ, అక్టోబరు 8 : హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది! ప్రీ పోల్, పోస్ట్ పోల్, ఎగ్జిట్ పోల్ అంచనాల్ని తలకిందులు చేస్తూ.. రాజకీయ నిపుణుల విశ్లేషణలను అబద్ధం చేస్తూ.. ముచ్చటగా మూడోసారి విజయం సాధించింది! మంగళవారం ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైన తర్వాత కొంతసేపటి వరకూ కాంగ్రెస్ జోరు కనిపించినా.. బీజేపీ క్రమంగా పుంజుకుని

(మిగతా 2వ పేజీలో)

## ఆంధ్రప్రదేశ్‌కు

# బుల్లెట్ ట్రైన్

బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమరావతిని కలుపుతూ ఏర్పాటు

దీనికోసం ప్రత్యేకంగా రైల్వే ట్రాక్

పూర్తి ప్రతిపాదనల తర్వాత ప్రకటన

ఢిల్లీలో ఎంపీలకు వెల్లడించిన చంద్రబాబు



అమరావతి, అక్టోబరు 8 : ఆంధ్రప్రదేశ్‌కు బుల్లెట్ ట్రైన్‌ను కేంద్ర రైల్వే శాఖ ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు....రాష్ట్ర ఎంపీలకు ఈ విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వివిధ విషయాలపై మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ఢిల్లీలో అందుబాటులో ఉన్న కొందరు కూటమి ఎంపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదన గురించి చెప్పారు. దేశంలో మొదటి బుల్లెట్ ట్రైన్‌ను కేంద్ర ప్రభుత్వం ముంబై నుంచి అహ్మదాబాద్‌కు నడపాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన

(మిగతా 2వ పేజీలో)



## కుటుంబ గౌరవానికి

# భంగం కలిగింది

మంత్రి వ్యాఖ్యలతో అంతులేని మనోవేదన

ఆమె క్షమాపణ కోరలేదు, వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోలేదు

సినీ పరిశ్రమను లక్ష్యంగా చేసుకున్నారు.. క్రిమినల్ పరువు నష్టం కేసులో నాగార్జున, సుప్రియ వాంగ్మూలం

అమల, నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టులో హాజరు

తదుపరి విచారణ రేపటికి వాయిదా

క్రిమినల్ పరువు నష్టం కేసులో నాగార్జున వాంగ్మూలం

హైదరాబాద్, అక్టోబరు 8 : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తమ కుటుంబం తీవ్ర మనోవేదనకు లోనైందని హీరో నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిపై నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం దావాకు సంబంధించి నాగార్జున, అతడి మేనకోడలు సుప్రియ మంగళవారం కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. మరో సాక్షి మెట్ల వెంకటేశ్వర్ వాంగ్మూలాన్ని గురువారం నమోదు చేయాలని నిర్ణయించారు. ముగ్గురి వాంగ్మూలాలను పరిశీలించాక మంత్రికి సమన్లు ఇచ్చే విషయమై న్యాయమూర్తి ఒక నిర్ణయం

(మిగతా 2వ పేజీలో)



## ఎస్సీ వర్గీకరణకు

## వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో ఏర్పాటు

వర్గీకరణ అధ్యయనంపై కాలపరిమితి తప్పనిసరి

2011 జనగణన గణాంకాల ఆధారంగా వర్గీకరణకు చర్యలు

వర్గీకరణ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో జిల్లాలవారీగా పర్యటనలు

మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్: రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ ప్రక్రియను అధ్యయనం చేసేందుకు వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని వర్గీకరణ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం (కేబినెట్ సబ్ కమిటీ) నిర్ణయించింది. చట్ట సంబంధ చిక్కుల్లేకుండా అత్యంత పారదర్శ కంగా కమిషన్ అధ్యయనం చేయాలని కమిటీ తీర్మానించింది. కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. కమిషన్ ఏర్పాటుకు ఇప్పటికే అడ్వొకేట్ జనరల్ (ఏజీ) నుంచి మంత్రివర్గ ఉపసంఘానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ముసా యిదా సైతం అందింది. ఈ నేపథ్యంలో పలు సిఫారసులను

(మిగతా 2వ పేజీలో)

# నిర్వాసితుల్ని నష్టపోనివ్వం



ప్రత్యామ్నాయ నివాసాలు కల్పిస్తాం

సామాన్య ప్రజలకు, బడుగు, బలహీన వర్గాల వారికి నష్టం జరగకుండా చర్యలు

వర్షాలు, వరదలతో హైదరాబాద్‌లో వచ్చే కల్లోలాన్ని అరికట్టాలంటే కూల్చివేతలు తప్పవు

అసదుద్దీన్‌కు స్పష్టం చేసిన రేవంత్‌రెడ్డి

ఢిల్లీలో సీఎంను కలిసిన ఎంఐఎం అధినేత

న్యూఢిల్లీ, అక్టోబరు 8 : హైదరాబాద్‌లో వర్షాలు, వరదల వల్ల ఏర్పడుతున్న కల్లోల పరిస్థితులను అరికట్టాలంటే కూల్చివేతలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. అయితే ఈ కూల్చివేతలతో నిర్వాసితులయ్యే వారికి న్యాయం చేస్తామన్నారు. వారికి ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు కల్పించేందుకు ఇప్పటికే తగిన ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు, బడుగు, బలహీన వర్గాల వారికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. మంగళవారం ఢిల్లీలోని సీఎం అధికార నివాసంలో తనను కలిసిన ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఈ విషయాన్ని రేవంత్ స్పష్టం చేశారు. ఓవైపు హైడ్రా, మరోవైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా చెరువులు, మూసీలో ఆక్రమణలను ప్రభుత్వం కూల్చివేస్తుండడంపై విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. కాగా, హైడ్రా కూల్చివేతలను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న అసదుద్దీన్.. ముఖ్యమంత్రితో భేటీలో ప్రధానంగా ఈ అంశాన్నే ప్రస్తావించినట్లు తెలిసింది. కూల్చివేతల కారణంగా బలహీన వర్గాలకు చెందిన పేదలు, పేద ముస్లింలు రోడ్డున పడతారని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. పేదల ఇళ్ల కూల్చివేతపై పునరాలోచించాలని, వారికి నష్టం జరగని విధంగా ముందుకెళ్లాలని సీఎం రేవంత్‌ను ఆయన కోరినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. హైడ్రా, మూసీ ఆక్రమణల కూల్చివేతల విషయంలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాకే చర్యలు

(మిగతా 2వ పేజీలో)



## విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి

# త్వరలో భారీ నోటిఫికేషన్

మెరుగైన విద్యుత్తు కోసం సంస్కరణలు

శాఖలో సమస్యలుంటే 1912కు ఫోన్ చేయండి

పేద విద్యార్థుల కోసం సమీకృత గురుకులాలు: భట్టి

ఖమ్మం, అక్టోబరు 8 : రాష్ట్రంలో విద్యుత్తు శాఖలో ఖాళీలను గుర్తించామని, త్వరలో ఆయా పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మంగళవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించామని చెప్పారు. మెరుగైన విద్యుత్తును అందించేందుకు, విద్యుత్తు ఉత్పత్తిని పెంచేందుకు

(మిగతా 2వ పేజీలో)

# హరియాణా, జమ్మూ-కశ్మీర్‌లో కమలం హవా

రేసులో ముందుకు దూసుకుపోయింది. మొత్తం 90 సీట్లకుగాను.. 48 స్థానాల్లో విజయఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఎన్నికల షెడ్యూలు వెలువడినప్పటి నుంచి ఎగ్జిట్ పోల్స్ దాకా.. ప్రతి దశలోనూ గెలుపుపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. కేవలం 37 సీట్లకు పరిమితమై మరోసారి ఓటమి చేదును చవిచూసింది. ఐఎన్ఎల్‌డీ రెండు సీట్లతో సరిపెట్టుకోగా.. కాంగ్రెసతో పొత్తు కుదరక సొంతంగా పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ డకౌట్ అయిపోయింది! ఇక.. గత ఎన్నికల్లో 10 సీట్లు సాధించి కింగ్ మేకర్ పాత్ర పోషించిన జన్‌నాయక్ జనతా పార్టీ (జేజేపీ) ఈసారి ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది! సాక్షాత్తూ ఆ పార్టీ అధ్యక్షుడు దుష్యంత్ చౌతాలా దారుణాతిదారుణంగా ఓడిపోయారు. ఇక.. ఈ ఎన్నికల్లో పోటీ చేసి అందరి దృష్టినీ ఆకర్షించిన వినేశ్ ఫొగట్, సావిత్రి జిందాల్ గెలుపొందడం విశేషం. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన వినేశ్ తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల తేడాతో గెలిచారు. భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ అయిన సావిత్రి జిందాల్.. హిసార్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇంత సంతోషంలోనూ బీజేపీకి అసంతృప్తి కలిగించే విషయం.. ఆ పార్టీకి చెందిన 8 మంది మంత్రులు, స్పీకర్ ఓడిపోవడం. అటు హరియాణా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్ భాన్, ఐఎన్ఎల్‌డీ చీఫ్ అభయ్ సింగ్ చౌతాలా కూడా ఓడిపోవడం గమనార్హం. కాగా.. 1966లో ఏర్పాటైన హరియాణాలో ఒక పార్టీ వరుసగా మూడోసారి గెలవడం ఇదే!



### కాంగ్రెస్ స్వయంకృతం

హరియాణాలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీపై సహజంగా ఏర్పడిన వ్యతిరేకత, జాట్ సామాజికవర్గంలో ప్రభుత్వంపై నెలకొన్న ఆగ్రహం, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని తెచ్చిపెట్టిన క్రీడాకారుల్లో కొందరు రాజకీయ ఆరంగేట్రం చేసి కాంగ్రెస్ పక్షాన నిలబడడం, రైతు ఆందోళనలు, పెరిగిన ధరలు, నిరుద్యోగం, అగ్నివీర్ పథకంపై అసంతృప్తి వంటి అనేక పరిణామాల నేపథ్యంలో.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే.. ప్రభుత్వ వ్యతిరేకతను తనవైపు తిప్పుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో వర్గపోరు వారి గెలుపు అవకాశాలకు దూరం చేసింది. జాట్ వర్గం నేత భూపిందర్ సింగ్ హుడాకు దళిత వర్గం నేత కుమారి సెల్జాకు మధ్య విభేధాలు ఎన్నికల్లో స్పష్టంగా కనిపించాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం హుడాకు పూర్తిస్వేచ్ఛనివ్వడంతో రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 70 సీట్లు తన వర్గంవారికే ఇచ్చుకున్నారని.. ఇది కుమారి సెల్జాకే కాక, జాట్ వర్గానికే చెందిన రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలాకు సైతం మింగుడుపడలేదని చెబుతున్నారు. దీంతో, ఎవరికి వారు రెబల్ అభ్యర్థులను నిలబెట్టడంతో పార్టీకి నష్టం వాటిల్లింది. బీజేపీని కూడా రెబల్ అభ్యర్థులు దెబ్బ తీశారు.

### జాట్లు.. జాటేతరులు..

జాట్లు వర్సెస్ జాటేతర వర్గాలుగా చీలిపోయిన హరియాణా ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు ద్వారా విస్పష్టమైన తీర్పుచెప్పారు. జాట్లలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపగా.. జాటేతరుల్లో అత్యధికులు బీజేపీకి ఓటేయడంతో.. కమలనాథులు అనూహ్య విజయం సాధించారు. రెండు పార్టీల మధ్య ఓటు శాతం అత్యంత తక్కువగా ఉండడానికి కారణం ఇదే. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో సతమతమవుతుంటే.. మరోవైపు బీజేపీ తనదైన శైలిలో ఎన్నికల వ్యూహాలను అమలు చేసింది. మరోవైపు, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లకు ఆమ్ ఆద్మీ, బీఎస్పీ రూపంలో గండి పడింది. ఇది బీజేపీకి ఎంతగానో అనుకూలించగా, కాంగ్రెసకు తీవ్రంగా నష్టం చేసింది. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఆప్ హరియాణాలో మాత్రం ఒంటరిగా బరిలో దిగింది.

# ఆంధ్రప్రదేశ్‌కు బుల్లెట్ ట్రైన్

పనులు వేగంగా నడుస్తున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు మార్గాల్లో ఈ హై స్పీడ్ రైళ్లను నడపాలని రైల్వే శాఖ గతంలో నిర్ణయించింది. ఇందులో దక్షిణాదిలో రెండు మార్గాలు ఉన్నాయి. చెన్నై నుంచి బెంగళూరు మీదుగా మైసూరు వరకూ ఒక ట్రైన్, ముంబాయి నుంచి హైదరాబాద్‌కు మరో ట్రైన్‌ను ఇందులో ప్రతిపాదించారు. మొదటి దశ ప్రతిపాదనల్లో ఆంధ్రప్రదేశ్ లేదు. కాని తాజాగా ఏపీని కూడా ఇందులో చే ర్చినట్లు ముఖ్యమంత్రి.... ఎంపీలకు తెలిపారు. దక్షిణాదిలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమరావతి నగరాలు కలిసేలా బుల్లెట్ రైళ్లు నడపడానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయని ఆయన చెప్పారు. దీని కోసం ప్రత్యేకంగా రైల్వే ట్రాక్ వేయాల్సి ఉంటుందని, పూర్తి ప్రతిపాదనలు సిద్ధమైన తర్వాత రైల్వే శాఖ వివరాలు వెల్లడిస్తుందని ఆయన పేర్కొన్నారు.

### రామాయపట్నంపై బీపీసీఎల్ మొగ్గు

రూ.అరవై వేల కోట్ల పెట్టుబడితో భారీ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్న భారత్ పెట్రోలియం కంపెనీ... రామాయపట్నంపై మొగ్గు చూపుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఎంపీలకు తెలిపారు. ఈ కంపెనీ తన రిఫైనరీ ఏర్పాటుకు మూడు రాష్ట్రాలను పరిశీలించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకొంది. ఏపీలో మూడు ప్రాంతాలను ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపాడు (శ్రీకాకుళం) పోర్టు ప్రాంతాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడు ప్రాంతాలను పరిశీలించిన తర్వాత ఆ కంపెనీ....రామాయపట్నం వైపు మొగ్గు చూపుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రామాయపట్నం నెల్లూరు జిల్లాలో కందుకూరు ప్రాంతంలో ఉంది. వెయ్యి ఎకరాల్లో రూ. అరవై వేల కోట్ల పెట్టుబడితో వచ్చే ఈ రిఫైనరీ ఆ ప్రాంత స్వరూపాన్ని మార్చివేసే అవకాశాలు ఉన్నాయి. ఈ రిఫైనరీ ఏర్పాటుకు మచిలీపట్నం పోర్టు ప్రాంతాన్ని ఎంపిక చేసే అవకాశాలు పరిశీలించాలని బందరు ఎంపీ బాలశౌరి ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని కోరారు. బీపీసీఎల్ తనకు నచ్చిన ప్రాంతాన్ని తాను ఎంపిక చేసుకొంటుందని ముఖ్యమంత్రి ఆయనకు చెప్పారు.

### గ్రీన్ హైడ్రోజన్‌లో లక్ష కోట్ల పెట్టుబడి

విశాఖపట్నం ప్రాంతంలో రూ. లక్ష కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు రాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు వస్తోందని, దేశంలోనే ఇది అతి పెద్ద ప్రాజెక్టని ఆయన వెల్లడించారు. పునరుత్పాదక ఇంధనాల్లో ఇది కొత్త తరం టెక్నాలజీకి సంబంధించిందని, ఇక్కడ ఉత్పత్తి అయిన గ్రీన్ హైడ్రోజన్‌ను ఎగుమతి చేయడానికి కూడా అవకాశాలు ఉన్నాయని ఆయన ఎంపీలకు చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణకు వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్

రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు కావడం తెలిసిందే. ఈ కమిటీ మంగళవారం సచివాలయంలో భేటీ అయింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, దనసరి అనసూయ సీతక్క, పార్లమెంటు సభ్యులు మల్లు రవితోపాటు సీఎస్ శాంతికుమారి, ఏజీ సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### ఆర్థిక శాఖ నుంచి 30%సమాచారం: ఉత్తమ్

రాష్ట్రంలో వర్గీకరణ ప్రక్రియను 2011 జనగణన ఆధారంగా చేపట్టాలని కమిటీ దాదాపు నిర్ణయించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు రాష్ట్రంలోని ఉద్యోగ నియామక బోర్డుల నుంచి ఎస్సీ ఉపకులాలవారీగా నియామకాల సమాచారాన్ని స్వీకరించామని, ఆర్థిక శాఖ నుంచి 30 శాతం సమాచారం వచ్చిందని మంత్రి ఉత్తమ్ వివరించారు. గత నెల 30 నుంచి విజ్ఞాపనల స్వీకరణ ప్రారంభించగా ఇప్పటివరకు 1,082 సూచనలు వచ్చినట్లు చెప్పారు.

### ఆ రెండు రాష్ట్రాల్లో వన్‌మెన్ కమిషన్..

ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న పంజాబ్, తమిళనాడులలో అధికారుల బృందం అధ్యయనం చేసిందని, ఎన్నికల కోడ్ నేపథ్యంలో హరియాణాలో అధ్యయనం చేయలేదన్నారు. పంజాబ్‌లో ఎస్సీ కేటగిరీలో రెండు గ్రూపులుగా వర్గీకరణ చేశారని, తమిళనాడులో విద్య, ఉపాధిలో ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, ఆ రాష్ట్రంలో 76 ఎస్సీ ఉపకులాలు ఉన్నట్లు ఉత్తమ్ వివరించారు. ఆ రెండు రాష్ట్రాల్లో వర్గీకరణ ప్రక్రియ చట్టపరమైన చిక్కుల్లేకుండా అమలు చేసేందుకు వన్‌మెన్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. వర్గీకరణ అధ్యయనాన్ని సకాలంలో పూర్తి చేయడానికి కమిషన్‌కు కాలపరిమితి విధించాలని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. జిల్లాలవారీగా పర్యటించి ఎస్సీ వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. దీంతో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ వర్గీకరణపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ఉపసంఘం సభ్యులు త్వరలో జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించారు. వర్గీకరణ ప్రక్రియలో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) వంటి ప్రసిద్ధ ప్రభుత్వ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు.

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి త్వరలో భారీ నోటిఫికేషన్

అనేక సంస్కరణలు చేపట్టబోతున్నామన్నారు. అందులో భాగంగా శాఖలో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యుత్తు శాఖలో ఎక్కడైనా సమస్యలు ఉన్నా, ఎవరైనా డబ్బులు అడిగినా 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన ప్రతి ఒక్కరి వివరాలు తీసుకుని పర్యవేక్షణ చేస్తామన్నారు. వరదల సమయంలో విద్యుత్తు అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. రాష్ట్రంలో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు వృత్తిపరంగా మెళవకులు నేర్పేందుకు ఒక కాలేజీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. థర్మల్ పవర్‌తో పాటు సౌర, జల విద్యుత్, పవన విద్యుత్.. మొత్తం 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యనందించేందుకు అంతర్జాతీయ సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈనెల 11న పలుచోట్ల వీటికి శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకే మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇది చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మూసీని అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలతో కాలం గడిపిందని విమర్శించారు. మూసీలోని మురికిని వేరు చేసి మంచినీటిని ప్రవహింపచేస్తే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నదికి పక్కన దుర్వాసనలో జీవిస్తున్న వారికి మెరుగైన పునరావాసం అందిస్తామని చెప్పారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మూసీ అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప విమర్శలు చేయడం సరికాదని అన్నారు.

# కుటుంబ గౌరవానికి భంగం కలిగింది

తీసుకుంటారు. మంగళవారం మధ్యాహ్నం నాగార్జునతో పాటు భార్య అమల, సోదరి నాగసుశీల, కొడుకు నాగచైతన్య, మేనకోడలు సుప్రియ కోర్టుకు వచ్చారు. అసలు పరువు నష్టం దావా ఎందుకు దాఖలు చేశారని న్యాయమూర్తి శ్రీదేవి ప్రశ్నించారు. నాగార్జున వాంగ్మూలమిస్తూ, "దేశ వ్యాప్తంగా ఎందరో ప్రజల ఆదరాభిమానాలను పొందిన నాపై, నా కుటుంబంపై మంత్రి కొండా సురేఖ రాజకీయ దురుద్దేశంతో అమర్యాద పూర్వకంగా మాట్లాడారు. నా కొడుకు నాగ చైతన్య విడాకుల వ్యవహారం గురించి పూర్తి అవాస్తవమైన, అసత్యమైన వ్యాఖ్యలు చేశారు. "ఎన్ కన్వెన్షన్" కూల్చకుండా ఉండాలంటే మాజీ మంత్రి కేటీఆర్ దగ్గరకు వెళ్లాల్సిందిగా నేను సమంతను ఒత్తిడి చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకుండా మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. సినీ రంగంలో, జాతీయ స్థాయిలో మా కుటుంబ సభ్యులు ఎన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధించారు. సమాజం పట్ల బాధ్యతతో మా కుటుంబం చాలా ఏళ్లగా అనేక సేవా కార్యక్రమాలను కూడా చేస్తోంది. అలా దశాబ్దాలుగా తన కుటుంబం నిర్మించుకున్న గౌరవ మర్యాదలకు మంత్రి చేసిన వ్యాఖ్యలతో భంగం కలిగింది. తీవ్ర మనోవేదనకు లోనయ్యాం. అవమానం ఎదుర్కొన్నాం. ఇప్పటి వరకు మంత్రి కనీసం మమ్మల్ని క్షమాపణలు కోరలేదు, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోలేదు. బాధ్యతా యుతమైన మంత్రి పదవిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం, సినీరంగంపై రాజకీయాలు చేయడం సబబు కాదు" అన్నారు. నాగార్జున మేనకోడలు సుప్రియ ప్రథమ సాక్షిగా సురేఖ చేసిన వ్యాఖ్యలను న్యాయమూర్తికి చదివి వినిపించారు. "మంత్రి సురేఖ వ్యాఖ్యలు షాక్‌కు గురి చేశాయి. ఆమె వ్యాఖ్యలతో మా కుటుంబానికి మనశ్శాంతి లేకుండా పోయింది. నాగ చైతన్య, సమంత విడాకులకు మాజీ మంత్రి కేటీఆరే కారణమని, ఎన్ కన్వెన్షన్ వ్యవహారం గురించి కేటీఆర్ దగ్గరకు సమంతను నాగార్జున వెళ్లమంటే ఆమె ఒప్పుకోలేదని, అందుకే విడాకులు తీసుకుందని సురేఖ చేసిన వ్యాఖ్యలను వార్త చానెళ్లు, పత్రికల్లో చూసి షాక్‌కు గురయ్యా. అసలు ఆమె మా కుటుంబం గురించి ఇలా ఎందుకు మాట్లాడారో అర్థం కావడం లేదు. సినీ పరిశ్రమను రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. అందుకే సురేఖ వ్యాఖ్యలను చిత్ర పరిశ్రమ మొత్తం ముక్తకంఠంతో ఖండించింది' అని సుప్రియ తన వాంగ్మూలంలో చెప్పింది.

### ఆధారాలు సమర్పించాం: అశోక్‌రెడ్డి

ఈ కేసుకు సంబంధించి నాగార్జున తరఫు న్యాయవాది అశోక్‌రెడ్డి మాట్లాడుతూ 'అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వీడియోలను, టీవీ చానెళ్లు, పత్రికలు, వివిధ వెబ్‌సైట్లలో వచ్చిన వార్తలను కోర్టుకు ప్రాథమిక సాక్ష్యాలుగా సమర్పించాం. తదుపరి విచారణను న్యాయమూర్తి గురువారానికి వాయిదా వేశారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం కేసు నమోదు చేయాలని పిటిషన్‌లో కోరాం' అని చెప్పారు.

### కేసు నిలబడదు: తిరుపతివర్మ

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ తిరుపతి వర్మ మాట్లాడుతూ, "నాగార్జున, సుప్రియ వాంగ్మూలాలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నాయి. ఆ వాంగ్మూలాలను బట్టి చూస్తుంటే కేసు నిలబడదని అనిపిస్తోంది. మంత్రికి న్యాయస్థానం సమన్లు ఇస్తే న్యాయ పోరాటం చేస్తాం. ఎంతదూరమైన వెళ్తాం. సురేఖపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నాం" అని తెలిపారు.

# నిర్వాసితుల్ని నష్టపోనివ్వం

చేపట్టాలని కోరినట్లు పేర్కొన్నాయి. మూసీ సుందరీకరణతో నిర్వాసితులయ్యే వారిని ఎలా ఆదుకోవాలన్న దానిపైనా అసద్ పలు సూచనలు చేసినట్లు తెలిసింది. కాగా, హైడ్రా కూల్చివేతలపై రెండు రోజుల క్రితం ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో సీఎంతో ఆయన భేటీ ఆసక్తికరంగా మారింది. ఇక సీఎం రేవంత్ తన ఢిల్లీ పర్యటనను ముగించుకొని మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. హరియాణా ఎన్నికల ఫలితాలతో ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు నిరాశలో కూరుకుపోవడంతో సీఎం రేవంత్ వారితో భేటీ కాలేకపోయారు. దీంతో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై చర్చలు మళ్లీ వాయిదా పడ్డాయని తెలుస్తోంది.

# సీఎం అభ్యర్థి ఎవరైనా ఓకే!

## కాంగ్రెస్, ఎన్సీపీలు ఎవరిని ఎంపిక చేసినా మద్దతు: ఉద్ధవ్

## మహారాష్ట్ర రక్షణే లక్ష్యమని వెల్లడి

ముంబై, అక్టోబరు 8: త్వరలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసినా తమ మద్దతు ఉంటుందని శివసేన(యూబీటీ) పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే స్పష్టం చేశారు. మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఎన్సీపీ(ఎస్పీ)లు సీఎం అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసినా తమకు అభ్యంతరం లేదని, వారికి మద్దతిస్తామని చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఆయన ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. మహారాష్ట్ర పరిరక్షణే తమ లక్ష్యమని, దీనికి సంబంధించి కూటమి పార్టీలు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సమర్థిస్తామన్నారు. హరియాణాలో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బతగిలి, బీజేపీ మరోసారి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఉద్ధవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహాయూతి ప్రభుత్వం తప్పుడు ప్రకటనల ద్వారా నకిలీ ప్రచారం చేస్తోందని విమర్శించారు. 'లడ్కి బహిన్' పథకం కింద వెనుకబడిన వర్గాల్లోని మహిళలకు నెలకు రూ.1,500లు ఇస్తూ గొప్పలు చెబుతోందని, కానీ, వాస్తవానికి ప్రజల సొమ్మును ప్రజలకు ఇస్తూ.. వింత ప్రచారాలతో వారికి ద్రోహం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్న మహాయూతి ప్రభుత్వం.. అమలులోకి వచ్చేసరికి మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే నెలలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని.. "నేను గతంలోనే చెప్పాను. ఇప్పుడు మరోసారి చెబుతున్నా.. కాంగ్రెస్, ఎన్సీపీ(ఎస్పీ)లు వేర్వేరుగా అయినా.. సంయుక్తంగా అయినా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించవచ్చు. వారు ఎవరిని ప్రకటించినా నా మద్దతు ఉంటుంది. ఎందుకంటే.. మహారాష్ట్ర అంటే నాకు ఇష్టం. ఈ రాష్ట్ర పరిరక్షణే నాకు ముఖ్యం. రాష్ట్రాన్ని కాపాడేందుకు ఏదైనా చేయాలన్నదే నా అభిమతం" అని ఉద్ధవ్ పేర్కొన్నారు. గుజరాత్‌కు-దేశంలోని ఇతర రాష్ట్రాలకు మధ్య అడ్డుగోడ నిర్మిస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలపై ఆయన విమర్శలు గుప్పించారు. గుజరాతీ-మరాఠీ అనే భాషా వివాదాలు మహారాష్ట్రలో లేవని తేల్చిచెప్పారు. తమ పార్టీ ఎవరినీ శత్రువులుగా చూడబోదని, అయితే, దేశ వ్యతిరేకులు, మహారాష్ట్ర వ్యతిరేకులపై మాత్రం తమ యుద్ధం కొనసాగుతుందన్నారు.

### తేల్చాల్సింది ఆ పార్టీలే

కాగా, గత ఆగస్టులోనే ఉద్ధవ్ తన మనసులో మాటను చెప్పేశారు. ఎన్నికల ఫలితం వచ్చాక కాదు, ముందుగానే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని, ఎవరిని ఎంపిక చేసినా తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఉద్ధవ్ వ్యాఖ్యలకు శివసేన(యూబీటీ) కీలక నేత, ఎంపీ సంజయ్ రౌత్ మద్దతు పలికారు. ఆయన చాలా దూరదృష్టితో ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అయితే.. కాంగ్రెస్, ఎన్సీపీ(ఎస్పీ)లు మాత్రం ఎన్నికల ఫలితం వచ్చే వరకు ఈ విషయంపై స్పందించబోమని స్పష్టం చేశాయి. దీంతో ఇప్పుడు ఈ రెండు పార్టీలే తేల్చాల్సి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డు!

## చాలా రాష్ట్రాలు ఆ పార్టీని కోరుకోవడంలేదు.. కుల చిచ్చు ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టారు

## కార్యకర్తల వల్లే హరియాణా గెలుపు : మోదీ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెసకు 'నో ఎంట్రీ' బోర్డు పెట్టారని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి ఆ పార్టీకి అధికారం ఇవ్వకుండా దూరం పెడుతుండడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం హరియాణా, జమ్మకశ్మీర్ ఎన్నికల ఫలితాల అనంతరం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పలుచన చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. చివరికి ఎన్నికల కమిషన్ వంటి సంస్థపై కూడా నిందలు వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కులగణన పేరుతో ప్రజల మధ్య చీలిక తెచ్చేందుకు, ఎస్సీ, ఎస్టీలను, రైతులను, యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కానీ, హరియాణా ప్రజలు కాంగ్రెస్ దేశవ్యతిరేక చర్యలను తిప్పికొట్టేలా తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తలు పూర్తి అంకితభావంతో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ, అభివృద్ధి అజెండాను ప్రజల వద్దకు తీసుకెళ్లటం వల్లే హరియాణాలో చరిత్రాత్మక విజయం దక్కిందన్నారు. ఇక జమ్మకశ్మీర్ ఫలితం.. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సాధించిన విజయమన్నారు. అక్కడ బీజేపీ అత్యధిక ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలోనూ సుదీర్ఘకాలం ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలపై ఆధారపడే పరాన్నజీవిగా మారిందని, చివరికి ఆ పార్టీలనే మింగేస్తుందని ధ్వజమెత్తారు. జమ్మకశ్మీర్‌లో కాంగ్రెసతో పొత్తు పెట్టుకున్న నేషనల్ కాన్ఫరెన్స్ కూడా.. హస్తం పార్టీ కారణంగా తమ అవకాశాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడిందన్నారు. కాగా, హరియాణాలో బీజేపీ గెలుపు కోసం అలుపెరగకుండా శ్రమించిన కార్యకర్తలందరికీ అభినందలు తెలియజేస్తున్నానని 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. జమ్మకశ్మీర్‌లో అధికారం సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్‌కుఅభినందనలు తెలిపారు. అయితే, ఆ పార్టీ భాగస్వామ్యపక్షం కాంగ్రెసను మాత్రం తన ట్వీట్‌లో ప్రస్తావించకపోవటం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. హరియాణా ప్రజలు మోదీ నాయకత్వంలో అభివృద్ధి ఎజెండాను విశ్వసించి బీజేపీని గెలిపించారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

### హరియాణా ఫలితాన్ని ఊహించలేదు: ఖర్గే

హరియాణాలో ఫలితం ఇలా వస్తుందని తాము ఊహించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే ప్రజాతీర్పును శిరసావహిస్తామని, ఫలితాలపై విశ్లేషణ చేసుకుంటామని 'ఎక్స్'లో పేర్కొన్నారు. జమ్మ కశ్మీర్‌లో మాత్రం బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారని అన్నారు. కాగా, ఈ ఓటమి తమకు గుణపాఠం నేర్పిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దని, ఎన్నికల సమయంలో అతివిశ్వాసం పనికిరాదని, ప్రతి ఎన్నికను, ప్రతి స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగానే భావించాలని ఆయన పార్టీ నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు త్రిపురాంతకం సిఐ. హ సన్

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని పోలీస్ స్టేషన్లో త్రిపురాంతకం సిఐ హ సన్ మాట్లాడుతూ. దీపావళి మరియు దసరా పండుగ నేపథ్యంలో క్రాకర్స్ క్రయ విక్రయాలపై పర్మిషన్ తప్పకుండా ఉండాలంటూ లేకుండా క్రాకర్స్ విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరస్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ మరియు ఇటీవల స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సెలవులు ప్రకటించడంతో తల్లిదండ్రులు గుర్తించుకోవలసిన విషయాలను ఆయన తెలియజేశారు మీ పిల్లలను చెరువులు. కుంటలు. బావులువైపు వెళ్ళకుండా అంతేకాకుండా సరదాగా బైకులపై స్పీడుగా వెళ్తూ ప్రమాదాలు కొన్ని తెచ్చుకోవద్దంటూ పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దొనకొండ ఎస్సై. పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## మా మండలానికి రేషన్ ఇస్తున్న ప్రభుత్వం...?? తజ్జనభజనలో ప్రజలు.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 7 జన సముద్రం న్యూస్





అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని, పుల్లంపేట మండలంలో తిప్పాయపల్లి గ్రామం నందు రేషన్ బియ్యం ఇస్తున్న వ్యాన్ కి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోలు తొలగించకుండా ఇప్పటికి కూడా వైసిపి ప్రభుత్వం మే.. రేషన్ ఇస్తున్నదని ప్రజలకు తెలియజేస్తున్నా వైసిపి అభిమానులు అని చెప్పకనే చెప్పవచ్చు...?? ఇక్కడే కాకుండా కోడూరు నియోజకవర్గంలో అనేక చోట్ల అనేక పంచాయతీల్లో వాహనాలు వైఎస్ జగన్ ఫోటో పెట్టుకుని రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందని గతంలో కూడా తెలపడం జరిగినది. కానీ ఎన్డీఏ కూటమి రాజకీయ పెద్దలు ఏం ఆలోచిస్తున్నారో అనేది ఎన్ డి ఏ అభిమానులకి అర్థం కాలేదని తెలుగుదేశం అభిమానులు, జనసేన పార్టీ అభిమానులు, బిజెపి పార్టీ అభిమానులు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు, "తజ్జినా బజ్జీనా" పడటం గమన అర్హం.. అంతేకాక ఏ ఆఫీసులో చూసిన, ఏ పోలీస్ స్టేషన్లో చూసినా, ఇప్పటికి కూడా అనేక చోట్ల వైసిపి హవ్ అనే నడుస్తున్నది అంటూ ఎన్ డి ఏ కూటమి అభిమానులు, రాజకీయ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు, దీనిని బట్టి చూస్తూ ఉంటే ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో ప్రజలను పాలిస్తున్న రా...!! వైసిపి గవర్నమెంట్ ప్రజలను పాలిస్తుందా..?? అంటూ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు, అంటూ విశ్లేషకులు ఎన్డీఏ కూటమి అభిమానులు అక్కడక్కడ గుసగుసలు పడుతూ చెప్పుకొస్తున్నారు..

## పోతురాజు శశాంక్ ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం.



రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, అక్టోబర్ 08. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు వెలిసియున్న జీవనజ్యోతి శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు మండలం, ఆర్పి కంద్రిగ వాస్తవ్యులు పోతురాజు శిరీష మరియు పోతురాజు శివకుమార్ దంపతుల ముద్దుల కుమారుడు పోతురాజు శశాంక్ ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా వివిధ రకాల వెరైటీ వంటలతో, భారీ కేక్ కటింగ్ తో, స్వీట్లు, కారాలు మొదలైన పదార్థములతో పోతురాజు శశాంక్ ఆర్యన్ పుట్టినరోజును జీవనజ్యోతి ఆనంద నిలయములో ఘనముగా నిర్వహించారు. అన్నదానం మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు జరిగినది. జీవనజ్యోతి ఆనంద నిలయంలోని చిన్నారులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు మరియు దారిన వెళ్లే బాటసారులకు గొప్ప అవకాశం. శశాంక్ కు వారి తాత పోతురాజు జయరామరాజు మరియు అమ్మమ్మ హైమావతి, తాత నారాయణరాజు, పెద్దమ్మ మహేశ్వరి, పెదనాన్న విజయ్ కుమార్, మరియు అక్క రేష్మ, అన్న చరిత్ కుమార్ మొదలైన వారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. అలాగే ఆశ్రమంలోని చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు, బాలబాలికలు మొదలైన వారు పోతురాజు శశాంక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే ఎవరైనా పుట్టినరోజులు, పెండ్లి రోజులు మరి ఏ ఇతర కార్యములైన నిర్వహించదలచినవారు, గొప్ప దాన గుణము కలిగిన వారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం ముందుగా సంప్రదించవలెను. 9703105755, 9014184279, 9030068619, 8501005384.



## నూతన బోరును ప్రారంభించిన టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 8:-చిన్నమండెం మండలం, చిన్నర్సుపల్లె గ్రామంలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..రాయచోటి నియోజకవర్గంలోనిరాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న ప్రతి గ్రామంలో కొత్త బోర్లు వేసి, నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి బోరు బండి దగ్గర ప్రత్యేక పూజలు చేసి బోరును ప్రారంభించారు.

# అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 14 నుంచి 20 వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతం చేస్తాం

**స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనలు**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**ఆగస్టు 23న గ్రామసభల్లో గుర్తించిన పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్**



రాయచోటి, జనసముద్రం దినపత్రిక అక్టోబరు 8

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు... అన్నమయ్య జిల్లా నందలి అన్ని గ్రామపంచాయతీలలో అక్టోబర్ 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు వివరించారు.మంగళవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు, ఉపాధి హామీ సమన్వయ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అక్టోబర్ 14 నుంచి 20 వరకు చేపట్టే పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 23న జిల్లాలో నిర్వహించిన గ్రామసభల ద్వారా రూ 71 కోట్ల విలువైన పనులకు తీర్మానాలు చేయడం జరిగిందని... ఇందులో ఇప్పటికే రూ 65 కోట్ల విలువైన పనులకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులకు వివరించారు. సాంకేతిక సమస్యతో కొన్ని పనులు ఆన్లైన్లో నమోదు కాలేదని, దానిని పరిష్కరించి వాటికి కూడా వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని వివరించారు. చేపడుతున్న పనులకు సంబంధించి ఎలాంటి ఇసుక మరియు సిమెంట్ కొరత లేదన్నారు. జిల్లాలో అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనల ద్వారా పనులు ప్రారంభించేందుకు రూట్ మ్యాప్ సిద్ధంగా ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి లోగా ఆయా పనులన్నీ పూర్తి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13325 పంచాయితీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేసిన పనులకు కలెక్టర్లే పరిపాలన ఆమోదపు ఉత్తర్వులు ఇచ్చారని, ఇందులో ఇప్పటివరకు 26715 పనులకు రూ.2,239 కోట్ల రూపాయల మేర ఆమోదపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇంకను రూ 470 కోట్ల విలువైన పనులకు ఆమోదపు ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉందని, అలాగే రూ.1670 కోట్లకు సాంకేతిక ఆమోదాలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా పనులను అంతే వేగంగా సంక్రాంతి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు. అక్టోబర్ 14 నుంచి 20 వరకు వారం పాటు నిర్వహించే పల్లె పండుగ వారోత్సవాలలో చేపట్టే భూమి పూజ, శంకుస్థాపనలలో మంత్రులు, శాసనసభ్యులు, సర్పంచుల, స్థానిక ప్రజాప్రతినిధులు అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ఈ వారోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, చేపట్టే పనుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని సూచించారు. గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచడానికి ఒక పండుగ వాతావరణంలో ఈ వారోత్సవాలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని, నిర్దిష్ట కాలంలో పనులన్నీ పూర్తి చేయడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, సచివాలయ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలను తుంగలో తొక్కిన...! రైల్వే కోడూర్ ఇసుక మాఫియా

**జిల్లాల బార్డర్లో ఉంచిన ఎంక్వయిరీ పోలీసు వారు ఏం చేస్తున్నారు...?? విచ్చలవిడిగా ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకను చూస్తూ డిపార్ట్మెంట్ ఏం చేస్తున్నది..??**

**మా రైల్వే కోడూరు కి..!! ఇసుక... కంకర... పర్మిషన్స్ వచ్చేసినాయోచ్...??**

**రోజుకు పదుల సంఖ్యలో లారీలతో డంపింగ్ చేసుకోవడం..!! వందల సంఖ్యలో ట్రాక్టర్లతో డిస్ట్రిబ్యూట్ చేయడం.**



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ అక్టోబర్8 జన సముద్రం న్యూస్

నగిరి కంకర కొంటేనే ఇసుక ఇవ్వబడును-అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో రైల్వే కోడూరు మండలం, ఆర్టీసీ కొత్త బస్టాండ్ పోయే రూట్ లో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా యధాక్షిగా ఇసుక, కంకర( చిప్స్) దాదాపుగా 20 చోట్ల ఇళ్ల మధ్యలో నగిరి కంకర మరియు కాళహస్తి స్వర్ణముఖి నది ఇసుక రాత్రిపూట పెద్ద పెద్ద లారీలతో డంపింగ్ చేసుకోవడం తెల్లవారుజామున ఐదు గంటల నుండి ఏడు గంటల లోపు ఆ ఇసుక కంకర ను ట్రాక్టర్లు ద్వారా ఇల్లు కట్టుకుంటున్న వ్యక్తులకు.. ఒక లారీ ఇసుక 28 వేలకు, ఒక ట్రాక్టర్ కంకర 4500కు సప్లై చేస్తున్నారు. ఒక రోజుకి లక్షల్లో ఇసుక కంకర మాఫియా జరుగుతుంటే. చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నా జిల్లా అధికారులు, రైల్వే కోడూరు రెవిన్యూ వారు, కడప రాయల్టీ ఆఫీసర్లు, రాజంపేట రాయల్టీ ఆఫీసర్లు, పొల్యూషన్ ఆఫీసర్లు..!! "నిమ్మకు నీరు ఎత్తినట్లుగా చూస్తూ ఉండడం".. ఎంత మాత్రం సమంజసం అర్థం కాలేదని ప్రజలు, గృహనిలు, చెప్పుకుంటూ ఉండడం గమనార్హం.. అంతేకాక పోలీస్ డిపార్ట్మెంట్ కి, మరియు అన్నమయ్య జిల్లా ఆఫీసర్లకు వాట్సప్ లో ఫోటోసు వీడియోలు మరియు లొకేషన్ ద్వారా ఫోన్ ద్వారా వారికి విన్నమించికున కూడా.. న్యూస్ పేపర్ లో వార్త వచ్చినా కూడా.. "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే".. అన్నట్లుగా ఉన్నది.. వివరాల్లోకి వెళితే రైల్వే కోడూర్ సీఈ వారు మాత్రం ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు శాండ్ గాని కంకర గాని వెళ్ళకూడదు అని ఎన్ హెచ్ 716 హైవే రోడ్డుపైన ఎస్ పి వారు 16 మంది కానిస్టేబుల్ను ఉంచినట్లుగా.. ఈ మధ్యన రేణిగుంట నుండి లక్ష్మి గారి పల్లికి ఇసుక వస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని కోర్టుకు అప్పజెప్పడం కూడా జరిగిందని చెప్పుకొచ్చారు. కానీ పెద్ద పెద్ద లారీలు తో ఇసుక కంకర ఏ విధంగా నగిరి నుండి కాళహస్తి నుండి రైల్వే కోడూరు కి వస్తున్నాయి. అనేది సామాన్య ప్రజలకు, విశ్లేషకులకు అర్థం కాలేదు..!! దీనిని బట్టి విశ్లేషకులు మాటల్లో ఏ ఏ డిపార్ట్మెంట్ కు. చేతుల్లో ముడుపులు వెళ్ళుతున్నాయో అర్థం కావట్లేదు.. దీని వెనక చాలా డిపార్ట్మెంట్ వారు.. "చాప కింద నీరులా".. పాతుకుపోయి ఉన్నారు, అని చెప్పకనే చెప్పొచ్చు అంటూ రైల్వే కోడూర్ విశ్లేషకులు అక్కడక్కడ గుసగుసలు పడుతూ చెప్పుకొస్తున్నారు.. ఇప్పటికైనా రైల్వేకోడూరు తాసిల్దారు వారు.. రాజంపేట ఆర్డిఓ వారు, అన్నమయ్య జిల్లా ఎస్పీ, రాజంపేట డిఎస్పి రైల్వే కోడూర్ సిఐ. ఎస్ఐ, రాజంపేట రాయల్టీ ఆఫీసర్ , ఉమ్మడి కడప జిల్లా రాయల్టీ ఆఫీసర్ , పొల్లి సన్ ఆఫీస్ , సి ఎఫ్ ఓ ఆఫీసర్స్, వర్క్ పర్మిట్ ఆఫీసర్స్, ఈసీ, ఎన్వోసీ ఆఫీసర్స్ ,ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం అంటూ ప్రజలు, విశ్లేషకులు, వేచి చూస్తూ ఉండడం గమనార్హం.. ఈ మాఫియా పైన ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.



## భూకబ్జాయత్నంపై తహసిల్దార్ కి ఫిర్యాదు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 08 బీ

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కి ఫిర్యాదు చేస్తున్న సాధనాల సుబ్బారావు సౌదామణి దంపతులు.కొయ్యలగూడెం: రాజవరం గ్రామంలోని తమ వ్యవసాయ భూమి కబ్జాయత్నానికి కొందరు దుండగులు పాల్పడుతున్నారని తమకు రక్షణ కల్పించాలి అంటూ ఆగ్రామ వాసులు, వృద్ధులైన సాధనాల సుబ్బారావు, సౌదామణి దంపతులు తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కలుసుకొని తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఏకరువు పెట్టారు. గత 40 సంవత్సరాల నుంచి తమ సాగులో ఉన్న 219/2 మరియు 219/1 సర్వే నంబర్ కలిగిన 2.74 ఎకరాల భూమి, అలాగే 375/2 హెచ్, 282/2 సర్వే నంబర్లలోని 1.84 సెంట్ల భూమిని అక్రమార్కులు తమకు చెందిన భూమిగా నకిలీ రికార్డులు సృష్టించి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అన్నారు. కిరాయి వ్యక్తులతో పొలంలోకి వచ్చి ఘర్షణలకు దిగుతున్నారని వృద్ధులం కావడం చేత ఎదురు తిరిగే పరిస్థితిలో తాము లేమన్నారు. రాజవరం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులతో కబ్జాదారులు లాలూచీపడి తహసీల్దార్ కార్యాలయంలోని ఓ ఉద్యోగిచేత నకిలీ పత్రాలు సృష్టించారన్నారు. ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు చేతులు మారాయని, దీంతో తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వృద్ధులు తహసిల్దార్ వద్ద వాపోయారు. జగనన్న భూసర్వే, ఆర్ఓఆర్ రికార్డులలో కూడా తమ పేర్లు మీదనే భూమి కలిగి ఉంది అని అయితే తహసీల్దార్ కార్యాలయంలోని ఉద్యోగి నకిలీ పాస్ బుక్కులలో అక్రమార్కుల పేర్లు చేర్చి అన్యాయానికి ఒడిగట్టారన్నారు. భూ కబ్జా గురించి గతంలో ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేయగా పరిశీలనకు వచ్చిన రెవెన్యూ అధికారులు కూడా తమకు అనుకూలంగానే భూమి తనకు చెందినదిగా రికార్డులలో నమోదు చేశారని, అయితే మళ్లీ అక్రమార్కులు దుర్మార్గానికి పూనుకున్నారన్నారు. దీనిపై తహసిల్దార్ స్పందిస్తూ రికార్డుల పరంగా పరిశీలించడంతోపాటు పొలం దగ్గరకు వచ్చి స్వయంగా విచారణ చేపడతామని అంతవరకు వృద్ధులకు రక్షణ కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.



## 10 లక్షల 81 వెయ్యి రూపాయలతో అలంకరణ

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 08, ఏలూరు జిల్లా , కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య సేవా సంఘం కన్నాపురం ఆధ్వర్యంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం నందు దసరా తృతీయ వార్షికోత్సవ శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఈరోజు 6 వ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణ10 లక్షల 81 వెయ్యి రూపాయలతో అలంకరణ అమ్మ వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి- కె. అల్తాఫ్

జన సముద్రం న్యూస్,08అక్టోబర్,అనంతపురం.

సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె.అల్తాఫ్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయన స్పందిస్తూ అందరినీ భాగస్వామ్యం చేస్తూ వారోత్సవాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టీవీ రెడ్డి, కార్యదర్శులు ప్రేమ్ కుమార్, కె . ఎల్.యం.ప్రసాద్,చిన్న బసప్ప తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తా.. అన్ని వర్గాల వారికి అండగా ఉంటా :

# కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్







జనసముద్రం న్యూస్, అక్టోబర్ 8, పల్నాడు జిల్లా, మాచర్ల.

2025 మార్చిలో జరగబోతున్న కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో పోటీ చేయబోతున్నట్లు లగడపాటి వేణుగోపాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్లలోని ప్రెస్ క్లబ్ భవన్లో 8.10.2024 అనగా మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా కానీ శాసనమండలి ఏర్పడిన తర్వాత పట్టభద్రుల సమస్యలు వాగ్దానాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. నూతన పరిశ్రమలు ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో గత పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. నేను 36 సంవత్సరాలు పాటు విద్యారంగంలో భౌతిక శాస్త్రం అధ్యాపకులుగా విశిష్ట సేవలు అందించాలని , మా కుటుంబం నేపద్యం మొత్తం అంతా కూడా రాజకీయ కుటుంబంతో ముడిపడి ఉందని అనేక సేవా కార్యక్రమాలు చేయడం వలన.. ఈ సమాజానికి ఏదో రూపంలో ఈ వేదిక ద్వారా మంచి సమాజం కోసం కృషి చేసేందుకు పోరాటం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా దశ దిశ లక్ష్యాలతో మేనిఫెస్టోని రూపొందించానని ఈ మేనిఫెస్టోలో పది విషయాలు ఉన్నాయని, వీటిని ప్రభుత్వాలు పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతేకాకుండా ఈ రెండు జిల్లాల్లో కూడా వివిధ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వాటిని కూడా అధ్యయనం చేసి రాబోవు రోజుల్లో మేనిఫెస్టోలో రూపొందిస్తానని విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. అనంతరం పది అంశాలతో కూడిన మేనిఫెస్టోని విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నేత బి. శ్రీనివాసరావు, మాచర్ల పుర ప్రముఖులు ఆదినారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్. 08.

మండల పరిషత్..... ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ఈనెల 14 నుంచి జరగనున్న 'పల్లె పండగ'లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే రాము.... గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలని.....అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తేవాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదికలో మండల పరిషత్ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ఎన్ఆర్జిఎస్ నిధులతో గ్రామాల వారీగా జరగనున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.అవాంతరాలు లేకుండా వేగవంతంగా అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు.గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పల్లె పండుగ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..... గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి... ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎక్కడికైనా వెళ్తానని.... ఢిల్లీ నుండి అమరావతి వరకు... ప్రతి శాఖలో నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే రాము వెల్లడించారు. గుడివాడ రూరల్ మండలంలో రూ.4.37 కోట్లతో 79 సిసి రోడ్లు,రూ.2.40 కోట్లతో 12 డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని....రూ.1.06 కోట్లతో మినీ గోకులం అభివృద్ధి పనులు జరగనున్నాయన్నారు. నందివాడ మండలంలో రూ.4.30 కోట్లతో 59 సిసి రోడ్లు,రూ.2.40 కోట్లతో 18 డ్రైనేజీ నిర్మాణ పనులు జరగనున్నాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో రూ.10.13 కోట్ల నిధులతో 78 సీసీ రోడ్లు, 22 సీసీ డ్రైన్లు,87 మిని గోకులం అభివృద్ధి పనులు జరగనున్నాయన్నారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఎనర్జీఎస్ ఇలా అవకాశమున్న ప్రతి శాఖలో నిధులు సాధించి ప్రజలకు మంచి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీ నుండి గ్రామాల్లో జరగనున్న 'పల్లె పండుగ' కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చెయ్యాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,గుడివాడ,నందివాడ మండలాల ఎండిఓలు విష్ణు ప్రసాద్, మల్లీశ్వరి, గుడ్లవల్లేరు మండల ఈవో పీ ఆర్ డి సారధి, ఏ ఒఇమ్రాన్,గుడివాడ ఏ ఏ పీ ఆర్. సూరిబాబు ,ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామకృష్ణ,ఆర్డబ్ల్యుయస్ ఏ ఈ. అట్లూరి వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# రాఘవపూర్ గౌడ గీత కార్మికుల టిసిఎస్ రిజిస్ట్రేషన్ ఐడి కార్డ్స్ లో అవకతవకలు జరిగాయా ?

## అనర్హులకు ఐడి కార్డ్స్ ఇచ్చారా ?

## కోరిన సమాచారం ఇవ్వని ప్రజా సమాచార అధికారి ఈ.సరిత

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 8 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా ,మండలం లోని గ్రామం రాఘవపూర్ లోని గౌడ గీత కార్మికులకు సంబంధించి టిసిఎస్ రిజిస్ట్రేషన్ ఐడి కార్డ్స్ గురించి అదే గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 23 సెప్టెంబర్ 2024 రోజున మధ్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ పెద్దపల్లిలో స.హ.చట్టం దరఖాస్తు ద్వారా రాఘవపూర్ గ్రామ గౌడ గీత కార్మికులందరి టిసిఎస్ రిజిస్ట్రేషన్ ఐడి కార్డ్స్ వివరాలను కోరినారు. ఈ ఆర్ టి ఐ దరఖాస్తు పై స్పందించిన ఈ.సరిత ప్రజా సమాచార అధికారి మద్యపాన నిషేధ (ఆబ్కారి) స్టేషన్ పెద్దపల్లి వారు బొబ్బిలి సత్యనారాయణ కోరిన సమాచారంపై గౌడ గీత కార్మికుల వ్యక్తిగత సమాచారమని సమాచారం ఇస్తే వారికి హాని జరుగుతుందని సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 8 (1)(%ఐ%) ప్రకారం వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని లేఖ ద్వారా తెలియజేశారు. వారు లేఖ ద్వారా తెలియజేసిన సమాచారాన్ని చూస్తే మధ్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ పెద్దపల్లి వారు రాఘవపూర్ గౌడ గీత కార్మికులందరి టిసిఎస్ రిజిస్ట్రేషన్ ఐడి కార్డ్స్ ఇవ్వకపోవడానికి కారణం ఐడి కార్డ్స్ లో అవకతవకలు ఏమైనా జరిగాయా? అన్ని సక్రమంగా ఐడి కార్డ్స్ ఇస్తే ? ఐడి కార్డ్స్ సమాచారం ఎందుకు ఇవ్వరు? మధ్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ పెద్దపల్లి వారు ఇచ్చే ఐడి కార్డ్స్ ప్రభుత్వ ఐడి కార్డ్స్ కావా ? ఫేక్ ఐడి కార్డ్స్ ఏమైనా ఉన్నాయా ? ఈ టి సి ఎస్ ఐ డి కార్డు జారీలో అధికారులు అవినీతికి పాల్పడ్డారా? అర్హులు కానీ అనర్హులకు ఏమైనా ఐడి కార్డ్స్ ఇచ్చారా ? ఇలా పలు అనుమానాలు వచ్చేలా సమాచారం లేఖను పంపించారు.ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ పెద్దపల్లి వారు ఇచ్చిన లేఖ సమాచారంలో మధ్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ అనేది ప్రభుత్వ శాఖ , ఈ కార్యాలయం ద్వారా జారీ అయిన టిసిఎస్ రిజిస్ట్రేషన్ ఐడి కార్డ్స్ అనేవి అబ్కారి శాఖ ధ్రువీకరించి ఇచ్చిన కార్డ్స్ అట్టి టిసిఎస్ రిజిస్ట్రేషన్ కార్డ్స్ ఎలా వారి వ్యక్తిగత సమాచారం అవుతాయి? ఈ సమాచారం ఇవ్వక పోవడానికి సహ చట్టంలోని సెక్షన్లను చూస్తున్న ప్రజా సమాచార అధికారి సరిత మరి మద్యపాన నిషేధ (అబ్కారి) స్టేషన్ పెద్దపల్లి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 అధికార యంత్రాంగం సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. అసలు కార్యాలయంలో అధికార యంత్రాంగం పనిచేసే ఉద్యోగుల వివరాలు కూడా అందుబాటులో లేవని ఒక ప్రకటనలో తెలిపారు.







# పామిడి ఎంపీడీఓ ను ఈఓఆర్డి ని

# కలిసిన స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 08 ( పామిడి )

పామిడి పట్టణం నందు ఉన్న ప్రభుత్వ ఎంపీడీఓ కార్యాలయం నందు నూతన ఎంపీడీఓ తేజోష్ణ మరియు ఈఓఆర్ డి రాజేంద్రకృష్ణ కుమార్ ను పామిడి టిడిపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయం నందు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకుడు ఆర్ ఆర్ రమేష్, రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు,రమేష్ నాయక్, సుంకప్ప,వెంకటేష్, దేవదాసు, పల్లె శ్రీనివాసులు, వడ్డేసుదర్శన్,నాగభూషణ్,,శ్రీనివాసులు,వీరాంజనేయులు,సంజీవ,తదితరులుకూటమి కార్యకర్తలు, నాయకులు కలిశారు.



# .రెండు లక్షల విలువైన బాణాసంచా స్వాధీనం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 08,

ఏలూరు జిల్లా , కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న బాణాసంచా సీజ్ చేసినట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు. కన్నాపురం చెందిన వ్యక్తులు రవాణా చేస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు,వాటి విలువ సుమారు రెండున్నర లక్షలు ఉంటుందని ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు, నేపథ్యంలో దీపావళి అక్రమ బాణసంచా నిలవలో ఉంచిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై వి.చంద్రశేఖర్ పేర్కొన్నారు.





# కోక కిషోర్ బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కొమెర, టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 30వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త కోక కిషోర్ బాబు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు,కొమెర శీను, కొమెర సాంబ, దెరంగుల వెంకటేశ్,ఉపుతోళ్ళ దుర్గారావు ,బత్తుల దుర్గారావు ,బత్తుల లక్ష్మీనారాయణ ,చల్ల హరి ,తిరుమల కొండ జమ్మలయ్య ,కొమెర శ్రీను, దేగల కమలాకర్, బత్తుల మల్లికార్జున, బత్తుల అమర్ లు కలిసి కిషోర్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి కిషోర్ బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పట్లవీడు లో మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8, పల్నాడు జిల్లా,

మాచర్ల నియోజకవర్గం, దవెల్దుర్తి మండలం. లోని పట్లవీడు గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా 6వ రోజైన మంగళవారం మహాలక్ష్మీదేవి అలంకారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చింది. పురోహితుల సమక్షంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి అలంకరణతో ఆనంద పరవశం అయిన భక్తులు



లక్కడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8 లక్కిరెడ్డిపల్లి, సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర దేవస్థానం, నందు అమ్మవారు సరస్వతి దేవి అమ్మవారుగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి ధర్మపత్ని ఓబులేశ్వరమ్మ, ధర్మకర్త గొర్ల మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల అర్చక స్వామి, శ్రీ హరి స్వామి చే అమ్మవారి అలంకరణ పూజకార్యక్రమాలు ప్రతిరోజు వైభవంగా జరుగు తున్నా యని, భక్తులు, తెలియజేశారు, ఈరోజు అమ్మవారు సర్వమంగళ దేవి సరస్వతి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించిందని ఆనంద పరవశమయ్యారు భక్తులు తెలియజేశారు



# మండల పరిషత్ లో శిక్షణ పూర్తి చేసుకున్న వాటర్ మెన్ లు

అక్టోంబర్08( జనసముద్రంన్యూస్ చింతపల్లి)చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 40 మందికి మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి, మంచినీటి సరఫరాలలో బాగాలైనా చేతి పంపుల రిపేర్, సింగిల్ ఫేస్, త్రీఫేస్, మోటార్ల రిపేర్, పైప్ లైన్ లీకేజ్ రిపేర్,ట్యాంక్ శుభ్రపరిచే విధానం, క్లోరినేషన్ చేసే విధానాలపై పరీక్షలు చేయుట, రిజిస్టర్లో వివరాల నమోదు అంశాలపై చింతపల్లి మర్రిగూడ మండలాలకు చెందిన 40 మంది మంచినీటి సహాయకులు శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్నారు,అనంతరం శిక్షణ ధృవీకరణ పత్రాలని మంచినీటి సహాయకులకు నల్గొండ డివిజన్ ఈ ఈ శాంత కుమారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీడీవో సుజాత,వెంకటేశ్వర్లు మర్రిగూడ ఏఈ, శేఖర్ చింతపల్లి మండల ఏఈ,వీరారెడ్డి వాటర్ ల్యాబ్ ఇంచార్జ్,శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ దేవరకొండ,వెంకటయ్య జూనియర్ అసిస్టెంట్ దేవరకొండ, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.08.

గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో..... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆరవ రోజు..... శ్రీ గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



# శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.08.

గుడివాడ లీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో.....శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు..

# 6వ రోజు మహాలక్ష్మి దేవి గా దర్శనమిచ్చిన దుర్గాదేవి అమ్మవారు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని కనకదుర్గమ్మ దేవాలయం లో అమ్మవారు దేవీ నవ రాత్రుల సందర్భంగా 6వ రోజు మహాలక్ష్మి దేవి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భం గా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజురాబాద్: హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్టెతస్కోప్ పట్టి నాడీ చూడాల్సిన వైద్యులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడిన తీరు పలువురిని ఆకట్టుకుంది. లయబద్ధంగా కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ ఎంతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద వేడుక బతుకమ్మ పండుగ అని, ఇది భూ మండలంలోనే ఒక తెలంగాణలోనే ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుక అని సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ సుధాకర్ రావు, ఏవో నారాయణరెడ్డి, హాస్పిటల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజూరాబాద్: హుజురాబాద్ లో బుడగ జంగాల కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్రం మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ చట్టం చేసే అధికారాన్ని సుప్రీంకోర్టు ఆగస్టు 1 న రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పుకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అందరికంటే ముందుగానే అమలు చేస్తామని మరియు ఇంతకుముందు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ లో వక్రీకరణ కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఆచరణలో మాత్రం వర్గీకరణ లేకుండా 11 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయడం అనేది మాదిగ విద్యార్థులకు ద్రోహం చేయడం అవుతుందని రామచంద్రం మాదిగ విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరిస్తుందని మాల నాయకుల ఒత్తిడికి తలొగ్గి మాదిగ జాతిని మోసం చేస్తుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కావున ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు తెలంగాణలో ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయరాదని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9 తేదీ బుధవారం కరీంనగర్ లో అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మాదిగలంతా నల్లజెండాలతో నిరసన ర్యాలీ ప్రదర్శించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తారని ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మాదిగలు వేల సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ , డాక్టర్ తడికమల్ల శేఖర్, బేడ బుడగ జంగాల నాయకులు తూర్పాటి రాజు , మోతే సమ్మయ్య, పురాణ%శీ% సమ్మయ్య, తూర్పాటి తులసి రామ్, పర్థం రాజు, పర్తం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ కు... చిరునామా 'సిటీస్కాన్'

**– దశాబ్ద కాలంగా సేవలందిస్తున్న 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్'**

**– ఆధునిక స్కానింగ్ సేవలను ఏజన్సీ ప్రజలకు చేరువ చేసిన... డా.జి.వి.వి. సుదర్శన్**




"సాంకేతికత అన్ని రంగాల మాదిరిగానే వైద్య రంగంలో కూడా కొత్త పుంతలు తొక్కుతోంది. ఎక్రే, డిజిటల్ ఎక్రే, స్కానింగ్ తదితర సాంకేతికత సహకారంతో వైద్యులు రోగాన్ని త్వరగా గుర్తించి చికిత్స అందించే వీలుంది. నూతన సాంకేతికతను ఏజన్సీ ప్రాంత ప్రజలకు చేరువ చేసేందుకు 13ఏళ్ళ క్రితమే ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు జి.వి.వి. సుదర్శన్ సారథ్యంలో భద్రాచలంలో డాక్టర్స్ ఇమేజింగ్ సెంటం (సిటీస్కాన్) ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటి కప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఏజన్సీ ప్రజలకు సేవలందిస్తున్న 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్ (సిటీస్కాన్) దశాబ్ద కాలం పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం".

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 08 (భద్రాచలం): అన్ని రంగాల మాదిరిగానే వైద్య రంగంలో కూడా సాంకేతికత రోజు రోజుకు సరికొత్తగా ఆవిష్కృతమవుతోంది. కానీ ఏజన్సీ ప్రాంతంలో సాంకేతికత అంటే ఎక్కువగా. తెలియని రోజుల్లో అనగా 13 సంవత్సరాల క్రితమే భద్రాచలంలో రోగి క్రిటికల్ సమయంలో ఉన్నప్పుడు, ఆ రోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని చికిత్స అందించే విధంగా 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్ (సిటీ స్కాన్)ను ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు జి.వి.వి. సుదర్శన్ సారథ్యంలో ఏర్పాటు చేశారు. దీని వలన రోగి ఆరోగ్యం విషమంగా ఉంటే... అందుకు గల కారణాలు, రోగికి ఉన్న అతి తక్కువ సమయంలో ఏవిధమైన చికిత్స అందించాలో వైద్యులకు స్పష్టమవుతుంది. భద్రాచలంలో 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్' అంటే కొంత మందికి తెలియకపోవచ్చు గానీ సిటీస్కాన్ అంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా తెలుసు. ఈ ప్రాంతంలో స్కానింగ్ అంటే ఎక్కువ మందికి టక్కున గుర్తొచ్చేది కేవలం భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వెనుక గల 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్ (సిటీస్కాన్) అంటే అతిశయోక్తి కాదు. 13 సంవత్సరాల క్రితమే సిటీ స్కాన్ ఏర్పాటు చేసి డిజిటల్ ఎక్రేతో



పాటు స్కానింగ్ సేవలను నిపుణులైన సిబ్బంది చేత అందిస్తూ ఈ ప్రాంత ప్రజల, రోగుల, వైద్యుల మన్ననలు సైతం పొందుతోంది. 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్ (సిటీస్కాన్), అలాగే భద్రాచలం, పినపాక నియోజకర్గాలతో పాటు భద్రాచలానికి సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల ప్రజలు కూడా సిటీస్కాన్ సేవలు పొందారు. పొందుతున్నారనేది అక్షర సత్యం. ఇంతకీ సిటీస్కార్ ఎందుకు చేస్తారంటే... ఒక వ్యాధి గురించి పరీక్షించేటప్పుడు, దాని గురించి సవివరమైన సమాచారాన్ని సేకరించేటప్పుడు వైద్యులు శరీరంలోని మృదు కణజాలాలు, రక్త నాళాలు లేదా ఎముకల గురించి వివరణాత్మక అధ్యయనం అవసరమైనప్పుడు సిటీ స్కాన్ అవసరమవుతుంది. అందుకే పెద్ద జబ్బుల్లో మాత్రమే వైద్యులు సిటీ స్కాన్ చేస్తుంటారు. ఎందుకంటే సిటీ స్కాన్ శరీరానికి సంబంధించి అంతర్గత భాగాల చిత్రాలను వివరంగా తెలియజేస్తుంటుంది. కాగా మారుతున్న కాలానికి అనుగుణంగా 'డాక్టర్స్ ఇమేజింగ్ సెంటర్ (సిటీస్కాన్), మున్ముందు ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు..

దామరచర్ల మండలం.అక్టోబర్ 8.(జనసముద్రం న్యూస్): మండల పరిదిలోని మంగలదుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లావురి తండాకి చెందిన లావూరి ఝాన్కి(90 సంవత్సరాలు)వృద్ధాప్యంతో తుది శ్వాస విడిచారు,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.వారి వెంట నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి,ఆంగోతు హాతిరాం నాయక్,బాల సత్యనారాయణ,మాజీ సర్పంచ్ రవి నాయక్, వీర, ధర్మానాయక్, నాగ,శ్రీను,వీర, సైదా,భీఖ్య,మంగ్య తదితరులు ఉన్నారు.



# వివిధ పార్టీ నాయకులతో సమిక్షా సమావేశం సమావేశం నిర్వహించిన హుజూరాబాద్ ఆర్టీవో

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా

హుజూరాబాద్: హుజురాబాద్ నియోజక వర్గ వివిధ పార్టీ నాయకులతో ఓటర్ లిస్ట్ సమీక్ష సమావేశం నిర్వహించిన హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, కొత్త ఓటర్లు నమోదు మరియు మార్పులు చేర్పులు, ఒకే కుటుంబం కు సంబందించిన ఓటర్లు వివిధ బూత్ లో ఉంటే వారిని ఒకే బూత్ లో ఉండే విధంగా బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలనీ సూచించారు, అదే విదంగా వివిధ పార్టీ ల నుండి ఓటర్ లిస్ట్ ల పై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, సిపిఎం మండల ఇంచార్జ్ కొప్పుల శంకర్, టీడీపీ కామణి రాజేష్, బిఆర్ఎస్ ములుగు శ్రీనివాస్, బి ఎస్ పి మంద సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువత చైతన్యవంతులుగా ఎదగాలి

**- మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య**

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్

మునగాల: మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లగొండ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య ఈ సందర్భంగా కొలిశెట్టి బుచ్చి పాపయ్య మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లగొండ వారు సూర్యాపేట జిల్లా లో తాడువాయి గ్రామాన్ని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ శిక్షణ ఇవ్వటానికి ఎంపిక చేసుకోవడం అభినందనీయమని నేటి యువత స్వయం ఉపాధి బాటలో చైతన్యవంతులుగా ఉపాధి ద్వారా జీవితంలో స్థిరపడాలి గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వ్యాపార అభివృద్ధికి స్వశక్తి సంఘాల అభివృద్ధికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ నల్లగొండ ఆర్ సి ఓ వాల్య నాయక్ శ్రీకాంత్ సోషల్ వర్కర్ మాతంగి అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు కొండమీది గురవయ్య లొడంగి మహేష్ వాలోజు మురళి జిల్లేపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు



# చిన్నకోడూరు మండలంలో ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ పండుగ

జనసముద్రం విలేఖరి చిన్నకోడూరు మండలం అక్టోబర్ 7 ఈరోజు మండలంలోని పలు గ్రామాలలో జరిగినటువంటి ఏడవ రోజు సద్దుల బతుకమ్మ ఉత్సవం విజయోత్సహాలతో జరిగినది. రంగురంగుల పుష్పాలతో అలంకరించినటువంటి బతుకమ్మలు, ప్రతి ఇంటి నుంచి బయలుదేరినటువంటి ముత్తయిదువలు, ఇంటి ఆడపడు చులు కోలాహలంగా,అడవుల నుంచి తెంపి తెచ్చిన రంగురంగుల పుష్పాలు బతుకమ్మలు గా చేర్చి, గౌరీ పూజ ఏడవ రోజు సద్దుల బతుకమ్మగా జరుపుకుంటున్నారు. చిన్నకోడూరు మండలం, ఇల్లంతకుంట మండలం మొదలగు ప్రాంతాలలో ఏడు రోజులలోనే సద్దుల బతుకమ్మను జరుపుకోవడం ఆనవాయితీ. ఇతర ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ 9వ రోజు నిర్వహించుకుంటారు. మాచాపూర్, చిన్నకోడూర్, కమ్మర్లపల్లి, అల్లిపూర్, రాముని పట్ల, ఇబ్రహీంనగర్, పెద్ద కోడూర్, గంగాపూర్, విఠలాపూర్, జక్కాపూర్ మొదలగు గ్రామాలలో ఏడవరోజు సద్దుల బతుకమ్మ బ్రహ్మాండంగా నిర్వహించారు. సాయంత్రం ఎనిమిది గంటల ప్రాంతంలో ఆయా గ్రామాల కుంటలలో, చెరువులలో నిమజ్జనం చేస్తారు.

# ఒకేషనల్ సర్టిఫికెట్ కోర్సులు కి ధరఖాస్తులు పొడిగింపు

## ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్స్ కి దరఖాస్తులు

## ల్యాండ్ సర్వేయర్

## ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ బ్యూటీషియన్ అడ్మిషన్లు కి పొడిగింపు

## అడ్మిషన్లకు చివరి తేదీ అక్టోబర్ 18 వరకు పొడిగింపు

## లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్



మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్

2024 –25 విద్యా సంవత్సరానికి తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తమ అకాడమీ లో కొర్సులు ల్యాండ్ సర్వేయర్(6నెలలు) ,బ్యూటీషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(12నెలలు) ,కోర్స్ కోర్సులకువిద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన , ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటీషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి తేదీ 18 వరకు అడ్మిషన్లు పొడిగింపు ఈ అవకాశం కావలిసిన సర్టిఫికెట్లు పది తరగతి మేమో ,ఆధార్ కార్డు జీరక్స్ , పాస్ ఫోటో తీసుకొని రాగలరు మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్ ,కోదాడ ,బ్రిలియంట్ స్కూల్ పక్కన ఫోన్ నంబర్లకు 9542107771 , 7981528312 సంప్రదించాలని కోరారు.

# నిరుపేద కుటుంబంలో పుట్టి - ప్రభుత్వం ఉద్యోగం సాధించిన

## మోదుగు జ్యోతి స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ)గా ఎంపికైన జ్యోతి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 08,

కృషి, పట్టుదల, ఓపిక, సహనం.... వీటి అన్నిటిని కల పోసి నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి ఎంతో కష్ట పడి చదువుకొని 2024 మెగా డిఎస్సి లో 24వ ర్యాంక్ తో బయాలజికల్ సైన్స్ లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన దెందుకూరు నివాసి ఆదిమూలం ఆంజనేయులు, రాదా దంపతుల కోడలు మోదుగు జ్యోతి. మోదుగు జ్యోతి భర్త ఆది మూలం వెంకటేష్ (వెంకీ) హెయిర్ ఫోర్ట్ బార్బర్ షాప్ నడుపుతూ ఈ ఇద్దరు దంపతులు వెంకీ, జ్యోతి కులాంత్ర వివాహం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. జ్యోతికీ ఉద్యోగం రావటం పట్ల గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు, వెంకీ కస్టమర్లు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మోదుగు జ్యోతి తల్లి మోదుగు కమలమ్మ కూలీ నాలి పనులు చేసుకుంటూ జ్యోతిని కష్టపడి చదివించినందుకు గవర్నమెంట్ ఉద్యోగం రావటం ఎంతో ఆనందంగా వుంది అని జ్యోతికి చదువు నేర్పిన గురువులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు జ్యోతి తల్లి కమలమ్మ తెలిపారు.



# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం.

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

పాషా ప్రాపర్టీస్ ప్రవేట్ కంపెనీ పేరుతో ప్రభుత్వ భూమి ని కబ్జా చేస్తున్నారని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ కె జెండగే గారికి పిర్యాదు చేశారు. బేగం పేట గ్రామంలో 216 సర్వే నెంబర్ లో ఈ ఘటన జరుగుతుందని దయచేసి ఆ వెంచర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బేగం పేట గ్రామస్థులు,రైతులు,కోరారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పూర్తి విచారణ చేపట్టి చట్టరీత్యా భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.



# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధికరీంనగర్:

తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుపై వారికీ పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని, ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని, ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా యువ న్యాయవాదులకు 5వేల రూ. గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొనసాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మెగా జాబ్ మేళా .మెగా సక్సెస్

## 2,500 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8

375 మందికి ఉద్యోగాలు, 612 మందికి ఇంటర్వ్యూలకు అవకాశాలు అందించిన మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ.దసరా పండుగ కు మీ కుటుంబసభ్యులకు ఉద్యోగం పొంది బహుమతి గా ఇవ్వండిమహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టిహెచ్ ఆర్ డి జెడ్ ఐ టి గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏబీ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్మేళాను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం పది గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్మేళాకు ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 45 పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్మేళాలో ఉద్యోగం సాధించిన యువతకు వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ ఇది లేదు అన్నారు.. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకొని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతో మంది మేధావులు, వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఈ జాబ్మేళాలో పాల్గొన్న యువతకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. అందులో 25 మంది ఏజెన్సీ ప్రాంతం వారికీ ఉద్యోగాలు దక్కడం హర్షనీయం....ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, హెచ్. ఆర్ మరియు వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్ కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్, యువత పాల్గొన్నారు..

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి బతుకమ్మ పండగ" ఏర్పాట్లపై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని ఆడపడుచులందరూ, మహిళా ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొనాలని తెలిపారు,రేపు మధ్యాహ్న 3.30 నిమిషాలకు కలెక్టరేట్ ఆవరణంలో బతుకమ్మ పండుగను నిర్వహించడం జరుగుతుందని అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు, మహిళలు,ఆడపిల్లల సంరక్షణ కోసం పదవ తారీకు నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, (విహెచ్ఎన్) విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో నర్మద, బి డబ్ల్యు ఓ వరలక్ష్మి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 20లో టి యు సి ఐ ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి

## బిళ్ళ కంటి సూర్యం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి




మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8 మహబూబబాద్ పట్టణ పరిధిలో గత 40 సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ను అక్టోబర్ 20న ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ )లో విలీనం కానుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలోని సిపిఐఎంఎల్- మాస్ లైన్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికుల మద్దతుతో లక్ష సభ్యత్వం వరకు కలిగి ఉన్న ఐ ఎఫ్ టి యు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గ హక్కుల కోసం చాలా చురుకైన పాత్ర పోషిస్తు టి యు సి ఐ కార్మిక వర్గాలకు నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని అన్నారు నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పై తీవ్రమైన దాడి జరుగుతుందని అన్నారు ప్రపంచీకరణ ప్రైవేటీకరణ తరువాత యజమానులు కంపెనీలు ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులను ఉద్యోగులను శాశ్వితం కాకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తున్నారని అన్నారు దేశ జనాభాలో 45 కోట్ల కార్మికులు ఉన్నారు వారిలో కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారన్నారు మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడు దారిద్రంలో జీవిస్తున్నారని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు లేవని అలానే ఈఎస్ఐ ఈపీఎఫ్ గ్రాడ్యుటీ పెన్షన్లు లేవన్నారు వీరికి సామాజిక భద్రత లేదు అన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడం కోసం 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక లేబర్ కోడ్లుగా విభజించి కార్మికు హక్కులను కాలరాస్తున్నారని అన్నారు మోడీ ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం కోసం పని గంటలు పెంచడం కోసం కార్పొరేట్ శక్తులను ఆహ్వానిస్తున్నారని అన్నారు మన హక్కుల సాధన కోసం కార్మికవర్గం ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య ఐ ఎఫ్ టి యు బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య ఏరియా కమిటీ సభ్యులు బత్తుల ధనంజయ చిన్నం రమేష్, గుర్రం పూర్ణ జల్లి వెంకన్న ,బత్తుల కృష్ణ ఎస్కే జానీ, గండుగుట్టయ్య నారాయణరెడ్డి, వంగ రవి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గోర్ సేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## నిర్వహించిన శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి ఆస్పటల్ శ్రీ చక్ర హాస్పిటల్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8 మానుకోట జిల్లా గూడూరు మండలం అప్పరాజుపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో గోరసేన ఆధ్వర్యంలో గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ అప్పరాజుపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాం పును శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చక్ర హాస్పిటల్ వారి ఆధ్వ ర్యంలో మెడిక ల్ క్యాం పు నిర్వహించా రు ఈ సందర్భంగా ము ఖ్య అతిథిగా పాల్గొన్న గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ మా గ్రామలో ఉచిత మెడి కల్ క్యాంప్ నిర్వహించి నందుకు లయన్స్ క్లబ్ హైదరాబాద్ షేపర్డ్, శ్రీ సత్య చారిట బుల్ కంటి హాస్పిటల్ శ్రీ చక్ర హాస్పిటల్ వారికి ధన్యవాదాలు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఉచిత క్యాంపులు నిర్వహించి లేదా మధ్యతరగతి కుటుం బాలకు వైద్యం అందు బాటులో ఉండే విధంగా చూసినందుకు ధన్యవా దాలు తెలుపు తున్నా నుమానుకోట జిల్లా గూడూరు మండ లం అప్పరాజుపల్లి ఉమ్మడి గ్రామపం చాయతీలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్ష కేంద్రం నిర్వ హించారు ఈ ఉచిత కంటి పరీక్ష కేంద్రంలో న్యూట్రిషన్ కిడ్స్ అందిం చడం జరిగింది ఈ కార్య క్రమంలో అప్పరా జుపల్లీ గ్రామ ఏఎన్ఎం ఇస్లావత్ విజయ అఖిల కదారి శైలజ ఆశ వర్కర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరాఠీ రవి గ్రామపం చాయతీ సిబ్బంది విక్రమ్, రమేష్, రవి, లక్ష్మి, లైన్స్ క్లబ్ హైదరాబాద్ షెపర్డ్, శ్రీ సత్య లయన్ చారిట బుల్ ట్రస్ట్ కంటి హాస్పిట ల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ భూక్య మోహన్ నాయక్ డి ఓ ఏ ఆంగోతు అఖిల్ గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్, లావిడియా సాగర్ అజ్మీర్ నవీన్ యాదవ్ బానోత్ బిక్కు నాయక్, శ్రీ చక్ర హాస్పిటల్ మేనేజ్మెంట్ నవనీత్ రావు, డాక్టర్ ప్రవీణ్ రాంబాబు నర్సింగ్ కృపాకర్ ప్రభాస్ శ్రీ చక్ర హాస్పిటల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అజారుద్దీన్ అప్రాసి పల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ వీరన్న యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ మాజీ వార్డు మెంబర్ వెంకన్న గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే... మందుల శామ్యూల్



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 8 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి అనంతరం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ఆర్థిక సహాయం చేస్తుందని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం సి ఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధికి తుంగతుర్తి నియోజకవర్గంలోని 7 పి ఎ సి ఎస్ సి సొసైటీలు పదివేల చొప్పున మొత్తం 70 వేల రూపాయలు చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఆధ్వర్యంలో డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారండి సి సి బి బ్యాంకుకు పంపించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి సి సి బి డైరెక్టర్ తుంగతుర్తి చైర్మన్ గుడిపాటి సైదులు, నూతనకల్ పి ఎ సి ఎస్ సి చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, జాజిరెడ్డిగూడెం పి ఎ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి ,తిరుమలగిరి పి ఎ సి ఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ,శాలిగౌరారం పి ఎ సి ఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మోత్కూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ పేలంపూడి వెంకటేశ్వర్లు అడ్డగూడూరు పి ఎ సి ఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు

## మాదిగల నిరసన ప్రదర్శన జయప్రదం చేద్దాం:ఇటుకల దేవేందర్ మాదిగ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 8:
ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీ చేస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పై మాదిగల నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయాలని కోరాతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగును కావున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు జాతి బిడ్డలు ఈ ప్రదర్శనలో పాల్గొనాలని..
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ.జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునివ్వడం జరిగింది



## ఘనంగా టిజిపిఏ రాష్ట్ర కమిటి వన్ ఇయర్ సెలబ్రేషన్స్
## ముఖ్య అతిథిగా హాజరైన టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు



జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 8
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద టి జి పి ఏ జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది.అనంతరం స్థానికులకు కేక్ స్వీట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు మాట్లాడుతూ నేటితో టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి సంవత్సర కాలం పూర్తి అయినదని ఈ సంవత్సర కాలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,జనరల్ గురుకులాల సమస్యల పరిష్కారానికి ఎంత గానో కృషి చేసినదనీ అదే విధంగాగురుకులాల్లో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలువడమైనదని టి జి పి ఏ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని భవిష్యత్ లో మరింత నిజాయితీ నిబద్ధతతో పని చేసి గురుకులాల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా మీడియా ఇంచార్జీ దేవి రాజేందర్,జిల్లా సహాయ కార్యదర్శిలు మెరుగు తిరుపతి, గుండెటి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు సుంచు మల్లేష్,పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్,స్ఫూర్తి మానసిక దివ్యాంగుల ఇంచార్జీ దూడపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల
## ఆరవ రోజు మహోత్సవములు కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 8,దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగరలో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా ఆరవ రోజు దేవి శరన్నవరాత్రుల కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి మహాదేవి శ్రీ లలితాంబిక దర్శనమిచ్చారు శ్రీ గోవింద మాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు చేశారు ఉదయం ఏడు గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారికి అష్టోత్తర శ్రీ లలిత చాలీసా . సామూహిక కుంకుమ పూజలు చేసి దీప దూప నైవేద్యాలు సమర్పించారు. భజన కార్యక్రమంముగిసిన తదుపరి మని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ భైరవానంద స్వామి మాట్లాడుతూ రేపు అమ్మవారు నక్షత్ర సందర్భంగా ఈశ్వరమ్మ జ్ఞాన సరస్వతిగా



దర్శనమిస్తారని ఆయన తెలియజేశారు
ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

## హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
## స్తానిక నాయకులతో కలిసి బతుకమ్మ నిమర్జనం ఏర్పాట్లు పరిశీలన



చొప్పదండి(జనసముద్రం న్యూస్)అక్టోబర్ 8:
బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని బతుకమ్మ నిమర్జనం చేయడానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు. అనంతరం పాత హనుమాన్ దేవాలయం దగ్గర బోర్ వేయడానికి భూమి పూజ చేసి, పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన తదుపరి పట్టణంలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి మండపాలను దర్శించుకున్నారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గ అమ్మ వారి దర్శనం పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 8
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి బ్రాహ్మణ సంక్షేమ భవనంలో మహాలక్ష్మి అవతారంలో కొలువుదిరిన దుర్గా అమ్మవారిని పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య మంగళవారం రోజు దర్శనం చేసుకున్నారు అనంతరం పండితులు ఆర్డిఓ కి ఘన సన్మానం చేసి ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది అంజయ్య సీనియర్ అసిస్టెంట్ , కిషన్ జూనియర్ అసిస్టెంట్, శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ , అంజి రికార్డ్ అసిస్టెంట్, రాజ్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ , కుమారస్వామి రికార్డ్ అసిస్టెంట్, కుమార్ రికార్డ్ అసిస్టెంట్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గిరిప్రగడ కిషన్ రావు నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎర్రబాటి రమాకాంత్ మాచిరాజు లక్షణామూర్తి రావు పురం సురేష్ చంద్ర రావు గూడెపు పురుషోత్తం రావు నేదునూరి ప్రభాకర్ రావు కలవకోట శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.





## కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ – సమ్మయ్య గౌడ్ చిలువేరు
### మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను సమ్మిగౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8
కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలోఎస్ఎస్సి1997–98బ్యాచ్ స్నేహితులకు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి రాములు,ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ మరియు సభ్యుల సమక్షంలో131మందిబాల్యమిత్రులకు అందజేశారు. కాగా వీరి సంఘం 2006 లో ఏర్పాటు చేసుకున్నారు.

**ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ,**
అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం,తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం,దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం,జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు పంచె గొప్ప బంధం స్నేహం !! ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతం
మన SSC క్లాస్మెట్ లు అందరం జూన్ 23 వ తారీకున మనమందరం కలిసి మన బాల్య




జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం ,అనిర్వచనీయం.... మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న ,సత్కరించుకున్న తీరు వారి జీవితం లో తృప్తినిచ్చే మధుర క్షణం.మనమందరం కలివిడితో ఆ రోజు గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు....ఈ రోజు ఉన్నవాడు..మరు క్షణానికి ఏమైతాడో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక ....ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించింద
ే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం.ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా,కోశాధికారి,గొట్టం లక్ష్మణ్,సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలోనెల్లికుదురు,గూడూర్, కేసముద్రం,మహబూబాబాద్మండలాలసీఎంఆర్ఎఫ్చెక్కులపంపిణీచేసినమహబూబాబాద్శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క నాలుగు మండలలకు గాను మొత్తం 74 లబ్ధిదారులకు చెక్కులను అందచేశమన్నరు మొత్తం వేల 20లక్షల 85 వేల 500వందల రూపాయలు కేసముద్రం మండలానికి 16 చెక్కులకు గాను 12లక్షల,3500వేల రూపాయలు, గూడూరు మండలానికి 9చెక్కులకు గాను2,లక్షల31,000వేల రూపాయలు, మహబూబాబాద్ మండలానికి గాను 26 చేక్కులకు 84లక్షల 7000 వేల రూపాయలు, నెల్లికుదుర్ మండలానికి 23 చెక్కులకు గాను 6 లక్షల43000 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు అలాగే హాస్పిటల్లో ఖర్చులో నిమిత్తం నిరుపేద కాంగ్రెస్ పెద్ద ఎత్తున అండగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహబూబాబాద్ నియోజకవర్గ 4 మండలాల అధ్యక్షులు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీపీలు పట్టణ పలు వాటిలో కౌన్సిలర్లు చెక్కుల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రజకుల సంక్షేమం కోసం 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి :గోపి రజక.
### బిదుద్యాల్ వార్డ్ మెంబర్ చెన్నప్ప ను శాలువాతో సన్మానించిన గోపి రజక



జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 08)హుజురాబాద్ ప్రతినిధి.
వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్,జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య,గ్రామ ఉపాధ్యక్షులు అంజయ్య అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ..2016 డిసెంబర్ 26న రజక కులస్తుల సంక్షేమ పథకాలు గురించి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడారు కానీ నేడు ముఖ్యమంత్రి హోదాలో రజక సంక్షేమం కోసం 500 కోట్ల బడ్జెట్ ని కేటాయించి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు.గత బడ్జెట్లో 150 కోట్లు కేటాయించడం అందులో 100 కోట్లు విద్యుత్ బకాయిలకు 50 కోట్లు సంక్షేమ పథకాల కోసం కేటాయించడం కొంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.రజక సంక్షేమం కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి రజకులను ఆదుకోవాలని కోరారు.దుద్యాల్ గ్రామ వార్డు మెంబర్ చెన్నప్ప మాట్లాడుతూ..తక్షణమే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అప్పుడే రజకులకు సామాజిక న్యాయం జరిగినట్లు భావిస్తామని వారన్నారు.
ఈ సమావేశానికి బిచ్చాల్ మొగులయ్య,వెంకటయ్య,లెక్చరర్ అనంతయ్య,భీములు,మరియు బుగ్గప్ప తదితరులు హాజరయ్యారు.




## నేరేడ్మెట్ లో రావణమేల ఏర్పాట్లను పరిశీలించిన
## నేరేడ్మెట్ సిఐ , మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 08:
నేరేడ్మెట్ లోని శ్రీ కాశీ విశ్వనాధ ఆలయ సమీపంలో మహాశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలగా కల్చరల్ప్రోగ్రాం,కళాభారతికల్చర్అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణ మేళ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.
ఈ సందర్భంగా నేరేడ్మెట్ సి ఐ సందీప్ కుమార్ , మల్కాజిగిరి ట్రాఫిక్ సి ఐ నర్సింహ రావణ మేళ జరిగే స్థలాన్ని పరిశీలించి తీసుకోవలసినజాగ్రత్తలగురించి నిర్వాహకులకు సూచనలు చేశారు. నెరెడ్మెట్ సి ఐ సందీప్ కుమార్, మల్కాజిగిరి ట్రాఫిక్ సి ఐ నరసింహ మాట్లాడుతూ మహాశక్తి యూత్ అసోసియేషన్ , కళా భారతి కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా పండుగని పురస్కరించుకొని జరిగే రావణ మేళ కి ఎటువంటి ఆటంకాలు జరగకుండా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నాం అలాగే నేరేడ్మెట్ నుంచి మల్కాజిగిరి వెళ్ళే ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు ఇబ్బంది పడకుండా ఓల్డ్ పి ఎస్ నుంచి దీన్ దయాల్ నగర్ , సంతోషిమానగర్ , కృప కాంప్లెక్స్ మీదుగా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు , మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తాం అని అన్నారు.శ్రీ కాశీ విశ్వనాధ ఆలయంలో సీఐ సందీప్ కుమార్ కి , మల్కాజిగిరి ట్రాఫిక్ సి ఐ నర్సింహ ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంగాధరి కృష్ణ, ఎలిమెల జ్ఞానేశ్వర్, పి ఎస్ శ్రీనివాస్,జంగిలి శివకుమార్, నరేష్ జన్ను, ఎలిమెల ప్రశాంత్, కే నరేష్, ఏ లక్ష్మీపతి, ఏ ఎస్ లక్ష్మణరావు, జిఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు కి ఘన సత్కారం



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8,
మాచర్ల, పల్నాడు జిల్లా.
మాచర్ల మున్సిపల్ పరిధిలో నీటి సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా పేదలకుఏసమస్యలు ఉన్నా ఆ సమస్యలు గుర్తించి ఆ సమస్యలు పరిష్కారం చేసి ప్రజలకు సేవలు అందించాలని కోరటః జరిగింది. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల ను పెంచాలి అని కోరారు. దళిత బహుజనభీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, డప్పు మరియు జానపద కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆదిరాల ఆదాము, మెస్సియా పాస్టర్ ఫెలోషిప్, మాచర్ల మండలం ప్రెసిడెంట్ పొన్నాల ప్రవీణ్ కుమార్, ఏఐకెఎఫ్ రాష్ట్ర రైతు సంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాచర్ల మున్సిపల్ కమిషనర్ ని ఘనంగా సత్కరించి, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బ్లాక్ డ్రెస్ లో కైపెక్కించే చూపులతో మతిపోగొడుతున్న కృతి శెట్టి



ఐదేళ్ల కిందట గ్లామర్ ఇండస్ట్రీకి వచ్చిన ఆమె.. మధ్యలో చిన్న గ్యాప్ వచ్చింది. ఉప్పెన ద్వారా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ బ్యూటీ వెనుదిరిగి చూడలేదు. వరుసగా అవకాశాలను అందిపుచ్చుకుంది. బైలింగ్వల్ మూవీ నటిస్తూ అటు కోలీవుడ్‌లో సత్తా చాటింది.. సక్సెస్ అయ్యింది. ఈ ఏడాది ఇయర్ ఛార్జ్ ఫుల్ చేసుకుంది. తెలుగులో ఒక్క సినిమా మాత్రమే చేసింది. తమిళంలో మూడు సినిమా, మలయాళంలో ఒకటి చేస్తోంది. కెరీర్ ప్రారంభంలో బాలీవుడ్‌లో అడుగుపెట్టినా అటువైపు కన్నెత్తి చూడలేదు ఈ బ్యూటీ. అటు శాండిల్‌వుడ్‌పైనా ఫోకస్ చేయలేదు. కేవలం రెండు పదుల వయసున్న ఈ సుందరి, ఇమేజ్ డ్యామేజ్ చేసుకోకుండా సెలక్టివ్‌గా ఎంచుకుని మూవీలు చేస్తోంది. పనిలోపనిగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది.



# అలియా భట్ లుక్ మీ ఫ్యాషన్ గేమ్‌ను ఎలివేట్ చేస్తుంది



# ఎవ్వరూ మ్యాచ్ చేయలేరు.. రాంచరణ్ డ్యాన్స్‌పై సమంత కామెంట్



రాంచరణ్ , స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటలో రాంచరణ్ స్టైలిష్ డ్యాన్స్‌తో అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇస్తున్నాడు. ఇప్పటికే రా మచ్చా మచ్చా సాంగ్ ఫీవర్ నడుస్తోంది. కాగా రాంచరణ్ డ్యాన్స్‌పై కోస్టార్ సమంత చేసిన కామెంట్ నెట్టింట వైరల్ అవుతోంది. రాంచరణ్ డ్యాన్స్‌ను ఎవరూ మ్యాచ్ చేయలేరంటూ కామెంట్ పెట్టింది సామ్. ఇప్పుడీ కామెంట్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. రాంచరణ్, సమంత కాంబోలో వచ్చిన రంగస్థలం సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

# ఆ సీన్స్ అవసరం కాబట్టి తప్పక నటిస్తారు..



సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్లలో తమన్నా ఒకరు తెలుగుతోపాటు తమిళం, హిందీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన తమన్నా.. ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది. ఓవైపు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తూనే మరోవైపు వెబ్ సిరీస్, స్పెషల్ సాంగ్స్ తో దూసుకుపోతుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా రాణించిన ముద్దుగుమ్మల్లో తమన్నా భాటియా ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్లలో తమన్నా ఒకరు తెలుగుతోపాటు తమిళం, హిందీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన తమన్నా.. ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది.



# హరి హర వీరమల్లుతో ఇస్మార్ట్ భామ.. విజయవాడలో నిధి అగర్వాల్ ల్యాండింగ్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ హరి హర వీరమల్లు. జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ చిత్రీకరణ విజయవాడలో షురూ అయిన విషయం తెలిసిందే. పవన్ ఓ వైపు డిప్యూటీ సీఎంగా తన విధులను చూసుకుంటూనే.. మరోవైపు బ్రేక్ టైంలో షూట్‌లో పాల్గొంటున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా తాజా టాక్ ప్రకారం నిధి అగర్వాల్ ఇవాళ ఉదయమే విజయవాడలో ల్యాండైంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు సమాచారం. తాజా షెడ్యూల్‌లో హీరోహీరోయిన్ల మధ్య వచ్చే సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. కొన్ని రోజులుగా హాలీవుడ్ లెజెండరీ స్టంట్ డైరెక్టర్ నిక్ పవెల్ పర్యవేక్షణలో యుద్ధ వీరుడు హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు తెలుస్తోంది. హరి హర వీరమల్లులో బీటౌన్ యాక్టర్ బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తోండగా.. బాలీవుడ్ దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, నాజర్, సునీల్ రఘుబాబు, సుబ్బరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బాలీవుడ్‌లో హిట్ అవుతున్న భయం కాన్సెప్ట్.! మార్క్ క్రియేట్ చేసిన శ్రద్ధా.



ఖాన్‌ల సినిమాలకు వచ్చే కలెక్షన్లు ఓ లేడీ ఓరియంటెడ్ మూవీకి వచ్చాయంటే ఆనందిం చాలో, ఆశ్చర్యపోవాలో అర్థం కావడం లేదంటున్నారు శ్రద్ధా కపూర్. సక్సెస్ అంటే ఇలా ఉండాలి. జీవితాంతం గుర్తుండిపోయేలా అంటూ వస్తున్న మెసేజ్‌లు చూస్తుంటే కడుపునిండిపోతుందట సాహెూ బ్యూటీకి. అప్పుడెప్పుడో డార్లింగ్ ప్రభాస్‌తో సాహెూ చేసిన శ్రద్ధా కపూర్ ఆ తర్వాత సౌత్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కానీ, నార్త్ లో మాత్రం ఇప్పుడు ఆమె పేరు మారుమోగిపోతోంది.